ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 26.06.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్యదర్శిగా సంజయ్ జాజు ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

2. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలో ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 28 వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.

4. రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**NEW CHIEF SECRETARY:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సంజయ్ జాజు ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న రామకృష్ణారావు ఈనెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన స్థానంలో సంజయ్ జాజు బాధ్యతలు చేపడతారు.

**పిటిసి, హైదరాబాద్**

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 28వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం, ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

NSD

**JAGITYAL ROLLAPADU:**

జగిత్యాల జిల్లా లోని రోళ్లవాగు ప్రాజెక్టుకు అటవీ శాఖ అనుమతులు త్వరలో పూర్తి చేసి , ఈ వానాకాలం సీజన్‌లో రైతులకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జిల్లాలోని బీర్‌పూర్ మండలంలోని ప్రాజెక్టును జగిత్యాల ఎంఎల్ఏ డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి మంత్రి సందర్శించారు. మరో 15 రోజుల్లో గేట్ల బిగింపు పూర్తి చేసి నీటి నిల్వకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

పిటిసి, జగిత్యాల

**బిజెపి-ఆసిఫాబాద్**

కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ బిజెపి శాసన సభ్యులు పాల్వాయి హరీశ్ బాబు అన్నారు. నియోజకవర్గంలోని బారేగూడ శివపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రెండు మహిళా సమాఖ్య భవనాలు , ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

పిటిసి, ఆసిఫాబాద్

**జగిత్యాల – పబ్లిక్ హెల్త్ :**

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈరోజు జగిత్యాల జిల్లా బీర్పూర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని , జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ , జగిత్యాల ఎంఎల్ఏ డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

పిటిసి, జగిత్యాల

**BJP-PROJECTS**

**కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ఏ ప్రాజెక్టుల గురించి మాట్లాడారో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టత ఇవ్వాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు డిమాండ్ చేశారు. ఈ రోజు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.**

**పిటిసి, హైదరాబాద్**

**RAJANNA SIRISILLA DRUGS:**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈగల్ ఫోర్స్ ఆద్వర్యంలో ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు సభ్యులు ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ , అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. వేములవాడ రూరల్ మండలం, హన్మాజిపేటలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సులో వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ...

బైట్ ... డీఎస్పీ శ్రీనివాసులు, వేములవాడ

పిటిసి, రాజన్నసిరిసిల్ల

**NZB –DRUGS:**

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ , నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ & ఐఎంఏ డాక్టర్స్ సహకారంతో డ్రగ్స్ నియంత్రణ అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నిర్వహించిన 2కే రన్ కార్యక్రమాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

PTC –NZB

**YADADRI-DRUGS:**

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉం టూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షా ంష్ యాదవ్ సూచించారు. ఈ రోజు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నిర్వహించిన ఈ ర్యాలీ పాత బస్టాండ్ నుంచి వినాయక చౌరస్తా వరకు సాగింది.

పిటిసి, యాదాద్రి

**KHAMMAM DRUGS**

మాదక ద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈ రోజు ఖమ్మంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్.దివాకర్ అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ , మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఈ ర్యాలీని ప్రారంభించారు.

పిటిసి, ఖమ్మం

**వరంగల్ –డ్రగ్స్:**

సే నో టు డ్రగ్స్ – యెస్ టు లైఫ్ అనే నినాదంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఈరోజు వరంగల్ నగరంలో 2K రన్ నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ , వర్ధన్నపేట

ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు,  వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

పిటిసి, వరంగల్

**RAJANNA- SIR:**

ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకమని   ప్రభుత్వ విప్  వేములవాడ శాసనసభ్యులు  ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా   వేములవాడలో వేములవాడ రూరల్ మండలం ,  వేములవాడ పట్టణ  పరిధిలోని  బీఎల్ఏలు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పై నిర్వహించిన సమావేశంలో  మాట్లాడారు.

పిటిసి,రాజన్న

**BHADRADRI KOTHGUDEM-SIR:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా.. ఐటీడీఏ పీవో రాహుల్ , ఈరోజు.. బూర్గంపాడు, వీరపెండి, మోతే పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఇంటింటికీ తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసి ఓటర్లకు అవగాహన కల్పించారు.

PTC BHADRADRI

**స్వర్ణోత్సవ యాత్ర:**

రిజర్వేషన్ల స్వర్ణోత్సవ యాత్ర సందర్భంగా ఆదివాసీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు  , ప్రజాప్రతినిధులతో చేపట్టిన యాత్ర నాగర్‌కర్నూల్ చేరుకుంది. ఇందులో భాగంగా బిజినేపల్లి మండల కేంద్రంలో సభ నిర్వహించారు. అనంతరం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ రామచంద్రు  నాయక్ మాట్లాడుతూ...   ఎస్టీలకు రిజర్వేషన్లు వచ్చి 50 సంవత్సరాలు అవుతున్నాయన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు శంకర్ నాయక్  , రాందాస్ నాయక్, బాలునాయక్, మురళినాయక్,  జిల్లా ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రాజేష్ రెడ్డి, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, మాజీ ఎంఎల్సీ రాములు నాయక్ పాల్గొన్నారు.

PTC నాగర్‌కర్నూల్ జిల్లా

వాతావరణం

రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ పడే అవకాశం ఉందని తెలిపింది.

(డెస్క్)

**YADADRI- HOUSING**

యాదాద్రి భువనగిరిజిల్లా , భువనగిరి మండలం , సింగన్నగూడెం 2బీహెచ్‌కే కాలనీలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని సింగన్నగూడెం 2 బీహెచ్‌కే కాలనీని ఆయన ఈరోజు సందర్శించారు.

పీ టీ సీ యాదాద్రి భువనగిరి

**YADADRI:**

విద్యార్థులు, యువత కోసం రాహుల్ గాంధీ చేపట్టిన "ఛాత్రోన్ కీ గూంజ్" కార్యక్రమానికి మద్దతుగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్టలో ఈ రోజు కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే , డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో యువత పాల్గొన్నారు.

- పీ టీ సీ యాదాద్రి భువనగిరి

రేషన్ డీలర్లకు పరీక్ష:

జోగులాంబ గద్వాల జిల్లాలోని చౌక ధరల దుకాణాల డీలర్ల నియామకానికి జూన్ 30న ఐసిఓడిలో సమావేశ హాల్లో ఉదయం 10:30కు రాత పరీక్ష నిర్వహిస్తున్నామని ఆర్డీవో శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

పిటిసి, జోగులాంబ గద్వాల.

**RAJANNA- TEMPLE:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వరాలయానికి ఈరోజు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కును చెల్లించుకుంటున్నారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల